# ఈ సీతకు రాముళ్ళెందరు?

యమ్. జయశ్రీ



అందమైన ప్రకృతిని ఆనందంగా చూస్తోంది రమ్య. సూర్యుని లేలేత కిరణాలు నునువెచ్చగా శరీరాన్ని స్పృశిస్తున్నాయి.

తలస్నానం చేసి జుట్టు అలా వదిలేసిందేమో కురులు పిల్లగాలులతో సయ్యాట లాడుతున్నాయి. రమ్య ఏకాగ్రతను చెడగొడుతూ పని మనిషి పిల్చింది.

"అమ్మగారు క్రిందకు రమ్మంటున్నారమ్మా."

"అప్పుడే లేచిందామమ్మా?"

"ఆ... చాలా సేపయిందమ్మా... అయ్యగారు కూడా ఈరోజు పెందలాడే లేచారు.

"ఊహూ... సరేలే" అనేసి మెట్లవైపుదారి తీసింది రమ్య.

మెరూన్‌రెడ్ షిఫాన్ శారీలో... అరవిచ్చిన గులాబీలా చెంగు–చెంగున లేడిలా వస్తున్న కూతుర్ని చూసి మురిసిపోయింది రాధ.

'రమ్య... బంగారు బొమ్మ' ఏమంటారు అన్నట్లుగా రావ్‌గారి వైపు చూసింది.

రాధ రావ్‌గార్ల ఏకైక కూతురు రమ్య.

"గుడ్ మార్నింగ్... మమ్మీ–డాడ్!" విష్ చేస్తూ మరో చేయిర్లో కూర్చుంది.

"హల్లో బేబి... మార్నింగ్" మీసాలచాటునే నవ్వునిదాచుకొంటూ అన్నారు రావ్‌గారు.

"వాట్ మమ్మీ... ప్రొద్దున్నే మీటింగ్ కాల్‌ఫర్ చేశావు"? చిలిపిగా నవ్వుతోంది రమ్య.

రాధ కల్చరల్ క్లబ్‌లకు, మహిళా మండలులకు ఆర్గనైజింగ్ మెంబర్‌గా వుంటూంటారు. అందుకే 'మమ్మీ' ఎప్పుడైనా సీరియస్‌గా మాట్లాడబోతే ఇలావే అంటుంది రమ్య.

"మీటింగ్ కాదోయ్... నీకో గుడ్ న్యూస్ చెబుదామని" నవ్వుతూ అంది రాధ.

"బేబీ నీ ఎగ్జామ్స్ ఎప్పుడు?" రావ్‌గారు అడిగారు.

"నెక్స్ట్ మంత్ డాడీ... అవునూ... గుడ్ న్యూస్ ఏమిటి?" కుతూహలంగా అడిగింది రమ్య.

"నీ మ్యారేజ్ సెటిల్ చేస్తున్నాం" చెప్పింది రాధ.

"పెళ్ళి షాకింగ్ న్యూస్‌లా కెవ్వ్... న అరిచింది రమ్య.

"నేను చెప్పలేదూ. బేబికి ఇంకా చిన్నతనం పోలేదని," చూడు... ఎలా బెదిరిపోతోందో" రావ్‌గారు నవ్వుతున్నారు.

"చాల్లేవూరుకోండి. డిగ్రీ చదువుతున్న పిల్లను పట్టుకుని చిన్నపిల్ల అంటారు. ఒక్క కసురు కసిరింది రాధ.

"మమ్మీ... ఇదేదో సాధారణ విషయంలా చెబుతావేంటి? అందులోనూ... నా ఎగ్జామ్స్ దగ్గరకొస్తున్నాయి... బాప్‌రే ఇప్పట్లో అలాంటి పేరు పెట్టకండి– నా చదువు చెట్టెక్కుతుంది." సీరియస్‌గా చెప్పింది.

"బేబీ! ఇది చాలా మంచి సంబంధం. మా క్లబ్ సెక్రటరీ మేనల్లుడు. అమెరికాలో యమ్.బి.ఎ చేశాడు. పెళ్ళిచేసుకొని వెళ్దామని వచ్చాడు. మ్యారేజ్ అవగానే వెంటనే భార్యతో వెళతాడు. మీరిద్దరూ ఒకరికొకరు నచ్చితే వెంటనే పెళ్ళి చేస్తాం!"

"నో... డాడీ! కనీసం నేను గ్రాడ్యుయేషన్ అన్నా కంప్లీట్ చేయాలి. ఆఫ్‌కోర్స్ ఫైనలియ్యర్ కదా ఎగ్జామ్స్ అయ్యేవరకు ఆగండి– ఆ తర్వాత మీ ఇష్టం."

బేబి... ఇక్కడ ఎగ్జామ్స్, డిగ్రీ కాదు ముఖ్యం. అయినా నువ్వు చదివిన తర్వాత ఉద్యోగం చేయాలా. ఏమన్నావా..? మనకు బోల్డంత ఆస్తి వుంది!"

"ఉద్యోగం అవసరం నీకు లేనేలేదు. ఇలాంటి మంచి సంబంధం రావటం నీ అదృష్టం. ఆస్థి, అందం, చదువు అన్నీ వున్న వరుడు."


నచ్చచెప్పాలనే ప్రయత్నంలో రాధ రావ్‌గార్లు అరగంటసేపు బ్రతిమిలాడారు.

"డాడీ... మమ్మీ... అసలు మీరు ఆలోచించరేమిటి? ఈ రోజుల్లో ఆడ పిల్లలు మినిమమ్ గ్రాడ్యుయేషన్ అన్నా పూర్తి చేయకపోతే వారికి అసలు విలువ అనేది లేదని మీరు చదువుకొన్నవారై వుండి కూడా ఇలా మాట్లాడటం భావ్యం గాదు." ఉద్రేకంగా అంది రమ్య.

"ఒ.కె. బేబీ... సెక్రటరీగారితో మాట్లాడి 'అతని' వీసా ఎక్స్‌టెండ్ చేయమందాం. ఆ... ఇంకో విషయం– ఈ రోజు సాయంత్రం "గెట్ టుగెదర్" ఏర్పాటు చేశాం. నువ్వు సిగ్గుపడకుండా పెళ్ళికొడుకుని చూడాలనే ఈ ఏర్పాటు చేస్తున్నాం. పెళ్ళి మాత్రం నీ పరీక్షలు కాగానే చేస్తాం... సరేనా?"

"థాంక్యూ డాడీ..." అంటూ లేచి లోపలికి పరిగెత్తింది రమ్య సిగ్గుగా.

ఆ రోజు రాత్రి సిటీలోని కొందరు ప్రముఖులు, ఫ్యామిలి ఫ్రెండ్సు సెక్రటరీ గారి ఫ్యామిలి పార్టీకి వచ్చారు. సెక్రటరీ గారితో అతని మేనల్లుడు 'రాహుల్' వచ్చాడు.






ఎలా

"అరె ఈ మహాపట్టణంలో ఇంత త్వరగా మా ఇల్లెలా. కనుక్కున్నారండి" అడిగింది రచయిత్రి సుత్తేస్వరి".

"వెరీ సింపుల్ బస్ దిగగానే నేరుగా చిత్తు కాగితాల అంగళ్ళ దగ్గరకు వెళ్ళాను. అంతే మీ అడ్రస్ టకీమని తెలిసింది." న్నాడు వచ్చిన నాయన.

—భాస్కర్
(కర్నూల్)

పార్టీ రాత్రి 11 గంటలకు ముగిసింది.

మర్నాడు సెక్రటరీ నుంచి 'రాహుల్'కి రమ్య నచ్చిందనే ఫోన్‌కాల్ రిసీవ్ చేసుకొన్నారు రావ్‌గారు.

రమ్యకు 'రాహుల్' నచ్చాడా అని అడగగానే ఆమె ముఖం రాగరంజితమైంది.

* * *

రాహుల్‌ని చూసిన తరువాత క్షణం నుంచి రమ్య ఆలోచనలు అన్నీ రాహుల్ చుట్టూరా పరిభ్రమిస్తున్నాయి. ఎగ్జామ్స్ అయ్యేవరకు పెళ్ళి మాటెత్తవద్దని తల్లి–తండ్రితో వాదించింది కానీ "రాహుల్"ని చూశాక మాత్రం పుస్తకాలు పురుగుల్లా కనిపిస్తున్నాయి. కన్నుమూస్తే రాహుల్ నవ్వు ముఖం పలకరిస్తోంది.

మగవాళ్ళకి చాలా అరుదుగా వుండే గులాబిరంగు పల్చటి పెదవులు, ధృఢంగా వున్న సూదిలా మొనతేరిన ముక్కు, దట్టమైన కనుబొమ్మలతో చూడగానే అందగాడని పిస్తాడు రాహుల్. రాత్రిళ్ళు రమ్యకు నిదరే పట్టడంలేదు. కన్ను మూస్తే కలలు అలలుగా విరుచుకుపడుతున్నాయి. ఆ కలలో తను రాహుల్ పెదవులపై ముద్దు పెట్టుకొన్న అనుభూతి... ఓహ్... అబ్బా... ఎంత తియ్యగా వుంది ఆ ముద్దు!

ఒక్క ముద్దుకే ఇంతగా పులకించి పోతోంది... మరి పెళ్ళయాక... ఎన్ని ముద్దులో... ఎన్నెన్ని ఊసులో అసలు ఫస్ట్‌నైట్ ఎంత మధురంగా వుంటుందో...

తన్మయంగా కళ్ళుమూసుకొని ఊహాలోకంలో తేలిపోయింది.

ఫస్ట్ నైట్.

మన్మధుని చేరబోతున్న రతీదేవిలా పాలమరగలాంటి తెల్లని జరీ చీరలో అరవిచ్చిన మల్లెలు కురులను ఉక్కిరిబిక్కిరి చేస్తూంటే నవరత్నాల గాజుల గలగలలో పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు కలిపిన చిక్కని పాలున్న గ్లాసు చేతిలో పట్టుకొని మరొకచేతిలో తరుముతున్న సిగ్గు దొంతరలను వెనక్కు నెట్టుతూ గదిలో కదుగుపెట్టింది రమ్య.

రమ్య కోసమై, జరగబోయే సమాగమంలోని రమ్యతకోసం వీక్షిస్తున్న రాహుల్ సిగ్గుపడుతూ తలుపు దగ్గరే ఆగిన రమ్యను మృదువుగా భుజాలు పట్టి నడిపిస్తూ బెడ్ దగ్గరకు తీసుకొచ్చాడు.

"ఇదంతా సిగ్గే" అంటూ అమాంతం ఆమెను రెండు చేతుల్తో ఎత్తి తన హృదయానికి దగ్గరగా తీసుకుని మూసిన కనురెప్పలమీద,... చెక్కిళ్ళమీద... అధరాల మీద అమృత వర్షం కురిపించాడు.

"అబ్బా... దించండి... ప్లీజ్" సిగ్గుగా అంటూంది రమ్య.

"ఊహూ..." పూలచెండులాంటి రమ్యను బెడ్‌మీదకు విసిరేశాడు.

రెండు చేతుల్లోనూ మొఖం దాచుకొంది రమ్య.

రమ్య ప్రక్కనే వాలుతూ "మై స్వీట్ లిటిల్ డార్లింగ్ హౌ బ్యూటిఫుల్ యు ఆర్"

చెవిలో గుసగుసలు చెబుతున్నాడు.

సంపెంగ నాసిక్ చివరనున్న వజ్రపు ఉంగరం తళుక్కుమంటోంది. సున్నితంగా ముక్కు చివర కొరికాడు. రమ్య గుండె జల్లుమంది. రమ్య తలలోని మల్లెలను ఆఘ్రాణిస్తూ ఆ సౌరభాల మధ్య, రమ్య అధరాల రమ్యతను ఆస్వాదిస్తూ తన చేతులకు పని కల్పించాడు రాహుల్.

తియ్యటి బాధ నర, నరాన ప్రకంపించగా దృఢమైన రాహుల్ శరీరాన్ని ఆర్తిగా, ఆనందంగా అల్లుకుపోయింది రమ్య.

"అమ్మాయిగారు... అమ్మాయి గారు" క్రింద నుంచి పని మనిషి ఇల్లదిరిపోయేలా కేకలు పెడుతోంది.

ఊహాలోకం నుంచి ఉలిక్కిపడి లేచింది రమ్య.

మెట్లవరకు వచ్చి క్రిందకు తొంగిచూసింది.

"ఎందుకే కేకలు పెడుతున్నావు. కొంపమునిగినట్టు?"

"ఫోన్ వచ్చిందమ్మా..."

"మమ్మీని పిలవలేవూ?"

"అమ్మగారు అయ్యగారు ఇద్దరూ బయటకెళ్ళారమ్మా". తిట్టుకొంటూ క్రిందకు దిగివచ్చి ఫోన్ రిసీవర్ అందుకొంది.

అవతల క్లబ్ సెక్రటరీ గారు మాట్లాడుతున్నారు. రావ్ గారితో మాట్లాడాలిట.

"డాడీ లేరంకుల్... రాగానే చెబుతాను."

వెంటనే ఫోన్ పెట్టేశాడాయన.

రాహుల్ ఎక్కడ వున్నాడో అడిగి తెలుసుకోవాల్సింది. అతనితో మాట్లాడాలని మహా కోరిగ్గా వుంది. మళ్ళీ తను ఫోన్‌చేసి అడిగితే బాగుండదు. అయినా ఫారిన్‌లో చదివి వచ్చినతనికి తెలీదా... కాబోయే భార్యతో మాట్లాడాలని, సరదాగా తిరగాలని... మొద్దులాగా వున్నాడు.

సరదాగా కాబోయే మొగుడ్ని విసుక్కుంది.

రావ్‌గార్కి బయట నుంచి రాగానే చెప్పింది సెక్రటరీ ఫోన్ చేశారని.

ఆడపెళ్ళివారు గదూ— ఉరుకులు పరుగుల మీద సెక్రటరీ దగ్గరకెళ్ళారు రావ్‌గారు.

* * *

రావ్‌గారు తిరిగి వచ్చేసరికి రాత్రి పది గంటలు దాటింది. రాధ హాల్లోనే భర్త కోసం ఎదురుచూస్తూ కూర్చుంది. ఆయన రాగానే డిన్నర్ ఏర్పాట్లుచేసి పిల్చింది.

"ఎందుకు ఫోన్ చేసింది" వడ్డిస్తూ అడిగింది రాధ.

"రాహుల్‌కి పది లక్షలు హార్డ్ క్యాష్ కావాలట".

వినరాని మాట విన్నట్టుగా స్థాణువైపోయింది రాధ.

రావ్‌గారు కష్టపడి సంపాదించిన ఆస్థి పది లక్షలు దరిదాపు వుంటుంది. కానీ క్యాష్ ఇవ్వటం అంటే సర్వస్వం అమ్మాలి. ఈ సంవత్సరం బిజినెస్ కూడా అంతంత మాత్రంగానే వున్నది. తమకున్నది ఒక్కగానొక్క కూతురు. తమ తదనంతరం ఆస్థిఅంతా రమ్యదే!

ఆ విషయం అందరికీ తెలిసిందే! అందుకే కొంత ప్రాపర్టీ ప్రస్తుతం రమ్యపేరుమీద రిజిష్టర్ చేయాలనుకొన్నారు. ఇలా క్యాష్ ఇవ్వటం గనక చేస్తే తమ భవిష్యత్ ఏమిటి?

అయోమయంగా చూసింది భర్తవైపు.

"అవునూ రాధా... ఫారిన్‌లో చదివి, అక్కడే సెటిలయ్యే పెళ్ళికొడుకుకి లక్షలు, లక్షలు ఇచ్చే వాళ్ళు క్యూలో వున్నారు.

"అది కాదండి ఆస్థి మొత్తం అమ్మి ఇస్తే మనం బికారులం అవుతాంగదండి, అప్పుడు మన స్టేటస్ ఏమిటి? అందరూ నవ్వుతారు. మన మేమున్నాఇవ్వమన్నామా? మన తదనంతరం వున్నదంతా 'దాని'కేగా?"



## అభ్యంతరం?

"ఇన్నాళ్ళు ముద్దుసీన్లలో నటించనని మొండికేసిన ఆ హీరోయిన్ ఇపుడేమిటీ! అందుకు అభ్యంతరం లేదంటోంది!" ఆశ్చర్యంగా అడిగాడు అసిస్టెంట్ డైరెక్టరు ధనంజయ్.

"ఎయిడ్స్ వ్యాధి భయం వల్ల ఏ హీరో ముద్దు సీనుకు ఒప్పుకోడని ఆమె ధైర్యం" అసలు విషయం చెప్పాడు డైరెక్టరు ధర్మారావు.

—భాస్కర్
(కర్నూలు)

"బహుశా మనం కాదంటే 'మిశ్రా'రెడీగా వున్నాడు, తన కూతురికి పన్నెండు లక్షలిస్తానని అందరితో చెబుతున్నాడు.

"ఆస్థి అంతా అమ్మి డబ్బంతా అతనిచేతిలో పోయటం అంటే నా మనస్సు అంగీకరించటంలేదు. అయినా రాహుల్‌కి బోల్డంత ఆస్థి వుందిగా, మనల్ని ఇలా అడుగుతాడనుకొంటే ఈ సంబంధం గురించి ఆలోచించేవాళ్ళంగాదు." బాధగా అంది రాధ.

ఆ రాత్రి ప్రొద్దుపోయేవరకు తర్జన భర్జనల అనంతరం ఇద్దరూ ఒక నిర్ణయానికొచ్చారు.

"ఈ సంబంధం వదులుకోవాలని."

అదేమాట మర్నాడు సెక్రటరీగారికి చెప్పారు. ... కానీ ఒక్కమాట... ఒక్క చిన్నమాట కూడా రమ్యను అడగలేదు. విషయం తెలిసిన రమ్య తల్లడిల్లిపోయింది.

పొగిలి పొగిలి ఏడ్చింది.

తన దురదృష్టాన్ని లక్షసార్లు తిట్టుకొంది.

అసలు రాహుల్‌ని తనకెందుకు చూపించారు?

అడుగో... అతనే నీకు కాబోయే భర్త అని ఎందుకు చెప్పారు?


అసలు తను చదువు ధ్యాసలో వుంటే బలవంతంగా పెళ్ళివైపు తన దృష్టిని మరల్చారు.

నిశ్చలంగావున్న సరోవరంలో రాయి వేస్తే నీరు చెల్లా చెదురయినట్లుగా రమ్య జీవితంలోనూ అలాగే జరిగింది.

ముందుగా 'అతని' కోర్కెలు తెలుసుకొనే తనను చూపించాల్సింది.

తనగుండెలో నిర్మించుకొన్న ప్రేమ మందిరాన్ని పెకలించటం తన వల్ల సాధ్యమా?

ఇంత వరకు కో ఎడ్యుకేషన్‌లో చదువుతున్నప్పటికీ ఏ మగవాడ్ని చూసినా కలగని ప్రేరేపణ రాహుల్‌ని చూడగానే కలిగింది. జన్మ జన్మల బంధంలా అతని సమక్షంకోసం తను తపించి పోతోంది. అలాంటిది ఇప్పుడు తను మరచ గలదా?



పార్టీలో చూసిన దగ్గర్నుంచి అతన్ని తలవని క్షణం మురిసిపోని నిమిషం లేనేలేదు. అంతలా తనలో ఐక్యం అయిపోయిన మూర్తిని చెరిపేయగలదా? గడపబోయే సంసారాన్ని, అతని చిలిపి చేష్టలను ఊహలలో అనుభవించి హాయిని పొందింది. ఇదంతా ఇప్పుడు తన భ్రమగా తీసేయాలా?

నిశ్శబ్దానికి ప్రతీకలా తయారయింది రమ్య ఇప్పుడు. తన గదిలోంచి అసలు బయటకు రావటంలేదు. రాధ గమనించినా పరీక్షలకోసం సీరియస్‌గా చదువుకొంటోందని మాత్రమే అనుకొంది. రాహుల్‌తో గడిపిన ఆ సుందర స్వప్నాన్ని మరువలేక మదనపడుతోందనే విషయం రావ్‌గార్కి కూడా తట్టలేదు.

రమ్య మొదట్నించీ బ్రిలియంట్ స్టూడెంట్. ఎగ్జామ్స్‌లో ఏ మాత్రం కష్టపడి చదవకపోయినా బాగానే వ్రాయగలిగింది.

లాస్ట్ ఎగ్జామ్ రోజు రమ్య ఫ్రెండ్ రాగిణి గొడవ చేస్తే ఎగ్జామ్ అవగానే పిక్చర్‌కి వెళ్ళారు. పిక్చర్ నుంచి ఇంటి కొచ్చేసరికి రాధ కూతురికోసం ఎదురుచూస్తు వుంది.

"బేబీ... ఎక్కడి కెళ్ళావ్? కోపంగా అడిగింది.

"రాగిణి గొడవచేస్తే సినిమా కెళ్ళామమ్మా" మామూలుగా చెప్పింది రమ్య.

"అసలు రాగిణితో తిరగవద్దని నీకెన్నిసార్లు చెప్పాను?"

ఈసారి మరింత కఠినంగా వుంది రాధ గొంతు.

"మమ్మీ రాగిణితో ఫ్రెండ్ షిప్ చేయటం వలన ఇప్పటివరకు నాకే ప్రమాదం కలగలేదు. నువ్వు ఎందుకలా నన్ను శాసిస్తావో నాకిప్పుడు అర్థం కాదు."

"రాగిణి మంచిదే కావచ్చు. కానీ రాగిణి వాళ్ళ అమ్మ మొగుడు వదిలేయగానే ఇష్టం వచ్చినట్టు చెడు తిరుగుళ్ళు తిరిగింది.

అలాంటి దాని కూతురితో తిరిగితే మన పరువేం కాను"?

"మమ్మీ... రాగిణి వాళ్ళమ్మ అలాంటిదేంకాదు. రామనాథం గారితో ఆమె ఈ సొసైటీలో గౌరవంగానే బ్రతుకుతోంది." తనకు తెలిసింది మాట్లాడింది రమ్య.

"షటప్! నాకు ఎదురు చెప్పేంతటిదానివా? అయితే విను, రాగిణి వాళ్ళ అమ్మది మాదీ ఒక్కవూరే అన్న సంగతి నీకు తెలీదు. మొగుడొదిలేశాక చెడు తిరుగుళ్ళు తిరిగింది కూతుర్ని పెంచటానికి. ఆ టైమ్‌లోనే రామనాథం గారు చూసి ఆయన సంఘ సంస్కర్తకనక దాని మీద జాలిపడి పెళ్ళి చేసుకొన్నారు. ఇప్పుడు బుద్ధిగా ఉన్నా గత చరిత్ర ఎలా మాసిపోతుంది?" నిప్పులు కురుస్తున్న కళ్ళతో ఒక్కోమాట అంటోంది రాధ.

తల్లి చెప్పేది సాంతం వినకుండా తన రూమ్ కెళ్ళటానికి మెట్లు ఎక్కుతోంది రమ్య.

వెనకే వెళ్ళింది రాధ.

"బేబీ... ఆరు గంటలకు నిన్ను 'చూడటానికి' వ స్తున్నారు. ఇప్పుడే ఐదున్నర దాటింది. త్వరగా రెడీ అవ్వు... క్విక్" ఆజ్ఞ జారీ చేసింది రాధ.

మిసెస్ శేషాద్రి పెద్దబ్బాయి కొడుకు, డాక్టర్ అట. వైజాగ్‌లో మంచి ప్రాక్టీసుందట. పైగా ఆస్తి కూడా బాగానే వుందిట. పెళ్ళి కొడుకు వివరాలు చెబుతున్న తల్లిని చేత్తో వారించి" మమ్మీ నీ ఇష్టప్రకారమే తయారవుతాను" అనేసి టవల్ భుజాన వేసుకొని ఎటాచ్‌డ్ బాత్‌రూమ్‌లో కెళ్ళి తలుపేసుకొంది.

ఒక్క నిమిషం కూతురు వెళ్ళిన వైపు చూసి "బేబీలో ఏదో మార్పు కనపడుతోంది" అని స్వగతంలో అనుకొంటూ వెనక్కితిరిగింది రాధ.

ఈసారి అంత ఆర్భాటంగా పెళ్ళిచూపులు ఏర్పాటు చేయలేదు. ఒక్క శేషాద్రి వాళ్ళ ఫ్యామిలీ మాత్రమే వచ్చింది. పెళ్ళి కొడుకు డా.రాజేష్ స్ఫురద్రూపి, డిగ్నిఫైడ్‌గా వున్నాడు.

రమ్యను క్రింద నుంచి పైదాకా పరిశీలనగా చూశాడు. తృప్తితో కూడిన చిరునవ్వు ఉదయించింది అతని పెదవులపైన. డాక్టర్ గారు మంచి మాటకారిలా వున్నారు. జోకులమధ్య పెళ్ళి చూపుల తతంగం ముగిసింది.

రమ్యతో పర్సనల్‌గా మాట్లాడాలని రాజేష్ కోరాడు.

ఎడ్యుకేటెడ్ పైగా సోషల్‌గా మూవ్ అయ్యే రావ్‌గార్కి రాజేష్ అలా కోరటంలో తప్పేమి కనపడలేదు.

తన ఫియట్ కారుకీస్ రాజేష్ కిచ్చారు.

కారు యూనివర్సిటీ క్యాంపస్ వైపు డ్రైవ్ చేస్తున్నాడు రాజేష్.

రమ్య నిశ్చలంగా చేతిగోళ్ళ వైపు చూసుకొంటూ కూర్చుంది. ప్రక్కనుంచి చూస్తుంటే కోణార్క శిల్పంలా వుంది రమ్య.



## భోజనం

భోంచేస్తున్నాడు భజగోవిందం "ఏమిటే ఇది. కూడా? పిండాకూడా? ఛీ.ఛీ. కుక్కలు కూడా ముట్టుకోవు" కోపంగా అన్నాడు భజగోవిందం భార్యతో.

"పోదురూ బడాయి. అలా కుక్కలు ముట్టవంటూనే మొత్తం లాగించేస్తారు" అంది భార్య.

—చక్కా లక్ష్మీప్రియ
(కంచికచెర్ల)

పల్చటి పెదవుల మీద చెవి ప్రక్కగా దూమెరుగ్గా వున్న వెంట్రుకలు, తెల్లటి కలువల్లా వున్న మెడ... మెడ క్రిందుగా చక్కగా అమరిన "యు" షేప్‌లో వున్న బ్లవుజ్... ఇంకాస్త క్రిందకు... చటుక్కున చూపు మరల్చుకొన్నాడు రాజేష్.

ఎక్కువగా మాట్లాడే రాజేష్ ఇంక మౌనాన్ని భరించలేకపోయాడు.

ఏమిటి... అంతా ఆలోచన? మీరు చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నారు.

"......" ఏమీ సమాధానం చెప్పలేదు రమ్య.

అసలు ఈ పెళ్ళి మీ కిష్టమేనా?

ఇష్టమే అన్నట్లుగా తలవూపింది.

పోనీ... మీకు నేను నచ్చలేదా?

'నచ్చారు' అన్నట్లుగా కనురెప్పలు రెపరెపలాడాయి.

రెండు నిమిషాల తర్వాత మరల రాజేష్ మాట్లాడాడు.

మిమ్మల్ని చూడ్డానికి వెళ్ళామన్నప్పుడు మా పెద్దమ్మను ఆ అమ్మాయి ఎలా వుంటుంది? అని అడిగాను, మా పెద్దమ్మ ఏమన్నదో తెలుసా. అందానికే అందంరా ఆ అమ్మాయి అంది కాని ఇంకో విషయం చెప్పలేదు."

ఏమిటి...? అన్నట్లుగా ప్రశ్నార్థకంగా చూసింది.

"మీకు మాటలు రావని చెప్పలేదు." చాలా సీరియస్‌గా అనాలన్న ప్రయత్నంలో అతని కొంటెదనం తెలిసి పోతూనే వుంది.

చక్కన నవ్వింది రమ్య.

అంతే!

షడన్ బ్రేక్ వేసి కారు ఆపి దేనికోసమో వెతుకుతున్నాడు రాజేష్.

"ఏమిటి వెతుకుతున్నారు?"


"ముత్యాలు."

ఒక్క క్షణం అర్థంకాలేదు. తర్వాత పకపకా నవ్వేసింది రమ్య.

"ఓహ్... ఎంత బాగా నవ్వగలరు!"

"నవ్వటం అందరికీ చేతనవుతుంది కానీ నవ్వించగలిగే విధంగా మాట్లాడడం గ్రేట్ కదూ...!"

గ్రేట్ ఏం కాదు! ఎందుకో తెలుసా!





## గ్యారంటీ

"నీ షాపులో కొన్న చెప్పుల వల్ల నా పాదాలను చూడు... ఎలా బొబ్బలూ... పుళ్ళూ పడ్డాయో!" మండిపడ్డాడు రవి షాపు యజమాని మీద—

"అదేంటిసార్! నేను గ్యారంటీ ఇచ్చింది నా చెప్పులకి గానీ... మీకాళ్ళకు కాదు కదా!" ఏ మాత్రం చలించకుండా బదులిచ్చాడు షాపు యజమాని.

—గురు

తెలిదన్నట్లుగా తలవూపింది.

పాదాలనే వున్నది. ప్రేమించి విలువిచ్చే మనిషుంటే పాదాలనే వున్నది అని ప్రాశాలొక కవి. అలానే మాట్లాడాలనే వుంటుంది అందరికీ. కానీ శ్రోతని బట్టి మాట్లాడటం ఆధారపడి వుంటుంది. ఉదాహరణకు నేను ఇన్ని మాటలు మాట్లాడగలిగానంటే గ్రేట్ మీది మీ అందానిది"

అదొకలాటి భావుకతతో చెప్పాడు రాజేష్. అందంగా సిగ్గు పడింది రమ్య.

"సో.... ఇంతకీ నేనంటే మీ అభిప్రాయం నాకు తెలపనే లేదు."

"సదభిప్రాయమే! ఒకగంట ముందు మీరంటే నాలో ఎటువంటి భావంలేదు. కానీ ఇప్పుడు...

ఆపైన చెప్పలేనట్లుగా మోచేతి వంపులో మొఖం దాచుకొంది రమ్య.

"థ్యాంక్యూ... డియర్ రమ్య!" వటుక్కున రమ్య చేతిని తీసుకొని చుంబించాడు.

• • •

శేషాద్రి ఇంటి నుంచి అప్పుడే వచ్చిన రాధ భర్త కోసం ఇల్లంతావెదికింది. కారుషెడ్‌లోనే వుంది. ఎక్కడ కూర్చున్నది. మేడ మీద చూసింది. ఊహూ... లేదు. రమ్య చివరో ఫ్రండ్ ఇంటి కెళ్ళింది. తొమ్మిది దవుతుంది తిరిగి వచ్చేసరికి అని చెప్పింది. బిల్డింగ్ వెనుక వైపు లాన్‌లో కూర్చున్నారు రావ్‌గారు.

చాలా సేపట్నించి అలా కూర్చున్నందుకు గుర్తుగా ఖాళీ చేసిన రెండు సిగరెట్ పెట్టెలు, సగం బాటిల్ ఖాళీ అయిన బ్లాక్ అండ్ వైట్ రాధను చూసి పలకరింపుగా నవ్వాయి.

తను వచ్చిన గుర్తుగా పొడిదగ్గు దగ్గింది రాధ.

"రా...కూర్చో... రాధా... ఎక్కడికెళ్ళావ్?"

శేషాద్రి గారింటి నుంచి వస్తున్నా. ఎంగేజ్‌మెంట్ పార్టీ గ్రాండుగా ఇవ్వాలని అంటున్నారండి. వచ్చే ఆదివారం అరేంజ్ చేద్దామా? సంతోషంగా అడిగింది.

"మన బేబి కేనా... ఎంగేజ్‌మెంట్?"

"మరి ఇంకెవరి గురించి చెబుతాను? ఈ మగవాళ్ళు ఎప్పుడూ అంతే! కాస్త డ్రింక్ తీసుకుంటే చాలు. తెలిసిన విషయం అయినా పదే పదే రెట్టిస్తారు. ఊ... ఇంక లేవండి భోజనం చేద్దాం!" ముద్దుగా విసుక్కుంది రాధ.

"చూడూ... రాధా... ఈ సంబంధం కాన్సిల్ చేద్దాం!"

"ఏమిటి... ఏమిటి మీరు మాట్లాడేది?

"అతను, అదే ఆ డాక్టరు రాజేష్ ఒట్టి తాగుబోతు, తిరుగుబోతు"

"ఆపండి మీ వాగుడు. ఎవరు చెప్పారీ అబద్ధాలు?"

"అబద్ధాలుకాదు నిజాలే. క్లినిక్‌లో ప్రతి రెండు నెలలకోసారి నర్సులను మారుస్తాడట. వైజాగ్‌లోవున్న ప్రతి బార్‌లోనూ రెగ్యులర్ కస్టమర్ అట."

"మీకెవరో... అబద్ధాలే చెప్పి వుంటారు. అయినా మీరు మాత్రం త్రాగటం లేదూ...? రేసుల కెళ్ళటం లేదూ...? కసిగా అంది రాధ.

మిసెస్ శేషాద్రి తన క్లోజ్ ఫ్రండ్. ఆమె తనకు ఇటు వంటి ద్రోహం చేస్తుందనే ఆలోచనే లేదు. ఎవరో గిట్టని వాళ్ళు 'ఈయనకు' నూరిపోసి వుంటారు. తనేం మాట్లాడుతుందో కూడా తెలియటంలేదు రాధకు భర్తను దులిపేస్తోంది.

"నోర్మూయ్! ఇంక ఒక్క మాట మాట్లాడావంటే నీ పళ్ళురాలగొడతాను. నేను తాగుతున్నానని, రేసుల కెళ్ళుతున్నానని కదూ అన్నావ్! జీవితంలో అన్ని విధాల అభివృద్ధిలో కొచ్చి ఏదో కాస్త రిలీఫ్ కోసం నేనీ పనులు చేస్తున్నానని నీకుబాగా తెల్సు. అయినా చూస్తూ చూస్తూ ఏ కసాయివాడు దుర్మార్గుడికిచ్చి కూతురిపెళ్ళి చేయడు. అలాంటిది నేను ఇంత సంపాదించి ఇంత పరువు గలవాడ్ని నేను ఛస్తే ఈ పెళ్ళి జరగనీయను.

"అసలు మీకెవరు చెప్పారు ఈ విషయాలన్నీ?"

"స్వయంగా మీ అన్నయ్యే వైజాగ్ నుంచి వచ్చి చెప్పాడు.

ఈవినింగ్ ఫ్లయిట్‌లో తిరిగి వెళ్ళాడు:"

అప్పటివరకు ఉక్రోషంగా ఆపుకొన్న కన్నీరు జలజలా వచ్చాయి రాధ కళ్ళనుంచి.

ఆ సంబంధం కాన్సిల్ చేశారు.

రమ్య గుండెకు మరో గాయం. ఆమె అభిప్రాయం అడిగినవాళ్ళు లేరు

• • •

సమ్మర్ వెకేషన్స్ వెళ్ళిపోయాయి. మ్యాళ్ళు, కాలేజీలు రీ ఓపెన్ చేశారు.

రమ్య యమ్.ఎ.కి అప్లికేషన్ తెచ్చుకొంది. అది చూసి రాధ—రావ్ గార్లు ఇద్దరూ మాట్లాడలేదు. క్లాసెస్ బిగిన్ అయ్యాయి. రమ్య రెగ్యులర్‌గా వెళుతోంది యూనివ ర్సిటీకి. ఈ మధ్య మరీ సీరియస్‌గా ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుంటోంది రమ్య.

రమ్య ఆలోచనల్లో ఎప్పుడూ ఆడదాని జీవితం ఇంతేనా అని సిస్తోంటుంది. లేడీస్ సెకండరీ సిటిజన్! ఎందుకీ ఈ భేధాలు...? అసలు ఆడపిల్లగా పుట్టినప్పట్నుంచే కష్టాలు ప్రారంభం. ఎవరైనా తనని చూస్తే—

"ఓ... రమ్య కేం లోటు...? అడిగీ అడగక ముందే అన్ని కోర్కెలు తీర్చే తల్లిదండ్రులున్నారు." అని అనుకొంటారు కానీ తనలోని సంఘర్షణ ఎవరికీ అర్థంకాదు. అసలు తను ఆలోచించగలదనీ, ఆ ఆలోచన సంఘర్షణగా మారి తనని నిలవనివ్వటంలేదనే ఊహే ఎవ రికీ కలగదు.

ఉదయాన్నే తల్లి చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

"సాయంత్రం త్వరగారా బేబీ. ఎవరు బాగా కావాల్సిన వార్ని 'టీ'కి పిలిచాము.!"

ఆ కావల్సినవారెవరో ఆమె చెప్పలేకపోయినా తనకు అర్థం అయింది. ఉత్సాహం ఏ మాత్రం లేకపోయినా

తల్లిని బాధ పెట్టటం ఇష్టంలేక త్వరగా ఇంటికి వచ్చింది రమ్య యూనివర్సిటీ నుంచి. రమ్యకు శతవిధాల చెప్పింది రాధ మంచి శారీ కట్టుకొని, నగలన్నీ అలంకరించుకోమని.

రమ్య తన మౌనంతో ఎదుటివాళ్ళను మూగవాళ్ళను చేయగలదు.

ఇప్పుడూ అంతే జరిగింది.

తల్లి చెప్పేది వింటూనే తనపని తాను చేసింది.

తెల్లని కాటన్ శారీలో మెడలో ముత్యాల సరకంతో సింపుల్‌గా తయారయింది.

అందగత్తె ఎలాంటి చీరకట్టినా ఆ చీరకే అందం వ స్తుంది.

తెల్లని కాటన్ శారీలో పచ్చని శరీరంతో శ్వేత కన్యలా మెరిసిపోతోంది రమ్య.

ఆరు గంటల కొచ్చాడు రాజేంద్ర. వంటరిగా వచ్చాడు అతను. ఆ వూళ్ళోనే లెక్చరర్‌గా చేస్తున్నాడు. రావ్‌గార్కి దూరపు బంధువు.



రాజేంద్రను గార్డెన్‌లో కూర్చోబెట్టి ఉద్యోగ వివరాలు, కుటుంబ వివరాలు మాట్లాడుతున్నారు రాధ రావ్‌గార్లు.

రమ్య టీ పాట్, బిస్కట్స్ వున్న ట్రే పట్టుకొని వస్తోంది.

"అదుగో... మా బేబి వస్తోంది" చెప్పారు రావ్‌గారు. రమ్య నడిచి వస్తోంటే కన్నార్పకుండా చూశాడు రాజేంద్ర.

పాలకడలిలోంచి అమృత భాండం పట్టుకొస్తున్న మోహినిలా కనపడింది రాజేంద్రకు. అఫ్‌కోర్స్ రాజేంద్ర తెలుగు లెక్చరర్.

సభ్యత సంస్కారాలుట్టిపడేలా ఆ రెండు చేతులు జోడించి నమస్కరించింది రమ్య.

రమ్యను చూడగానే రాజేంద్ర ముఖం వికసించటం గమనించిన రాధ, రావ్ గారు ఏదో పనున్నట్టు లోపలికెళ్ళారు.

ఒక గంట తర్వాత రాజేంద్ర వెళ్ళిపోయాడు. ఆ రాత్రి రమ్య నిద్రపోవటానికి కాస్త టైమ్ పట్టిందనే చెప్పాలి. సౌమ్యంగా స్నేహ పూర్వకంగా నవ్వుతున్న చిన్న చిన్న కళ్ళు పదే పదే గుర్తొచ్చాయి. గతానికి వీడ్కోలిచ్చి భవిష్యత్తుకు స్వాగతం చెబుతూ నవ్వుకొంటూ నిద్రలోకి జారిపోయింది.

పెళ్ళి పనులు చాలా ఆర్భాటంగా చేస్తున్నారు రావ్‌గారు. వెడ్డింగ్ కార్డ్స్ మంచి డిజైన్ వున్న స్క్రీన్‌ప్రింటింగ్‌లో చక్కగా చేయించారు. పోస్టు చేయటానికి ఇంకా టైముందని అందరి అడ్రసులు వ్రాసి జాగ్రత్త చేశారు.

రమ్యను రాజేంద్ర తల్లిదండ్రులు వచ్చి చూసి వెళ్ళారు. ఇరు వర్గాలు తమ సమ్మతిని తెలుపుకొన్నాయి. రాజేంద్ర నెమ్మది స్వభావం రావ్‌గార్ని బాగా ఆకర్షించింది. అందుకే ఇంకేమీ ఆలోచించ కుండా ముహూర్తాలు పెట్టించారు.

రాధకైతే కాళ్ళు భూమ్మీద ఆనటంలేదు. ఇప్పటివరకు తన సర్కిల్‌లో ఎవరూ చేయించని నగలు, బట్టలు కొంటోంది.

రమ్య మాత్రం చదువుమీంచి ధ్యాస మరల్చటం లేదు. మధ్య మధ్య రాధ వచ్చి "బేబి ఈ నగలు చూడు, ఈ చీరలు చూడు" అంటే నీ ఇష్టం మమ్మీ అనేసి ఊరుకొంటున్నది.

ఆ రోజు ప్రొద్దున్నే రావ్‌గారి మేనమామ ఊర్నించి వచ్చాడు.

"రా... మామయ్యా... రా... నీకోసం నేనే కబురు చేద్దామనుకొంటున్నాను." రావ్‌గారు సంతోషంగా ఎదురెళ్ళి లోపలికి తీసుకొచ్చారు.

"ఏమిట్రా విశేషం".

"బేబి పెళ్ళి కుదిరింది."

సంతోషం. ఏదీ రాధమ్మ ?అమ్మాయ్ రాధా."

ఆయనకి ఈ కుటుంబ సభ్యులతో మంచి చనువుంది.

"బాబాయిగారు... ఇప్పుడేనా రావటం" నవ్వుతూ పలకరించింది రాధ.

"అవునమ్మా... ఇంతకీ పెళ్ళికొడుకుది ఏ వూరు, ఏం చేస్తుంటాడు...?"

"పాలెం నారాయణగారి మనవడు. అబ్బాయి పేరు రాజేంద్ర– ఇక్కడే లెక్చరర్‌గా చేస్తున్నాడు."

"నారాయణ మనవడా? నీ కసలు మతి పోయిందట్రా? తెల్లబోయాడు రావ్‌గారు."

"ఒరేయ్... రావ్... వాళ్ళకు నీకుతుర్ని ఇచ్చే కంటే బండ కట్టి బావిలో వెయ్యటం నయంరా."

"అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు చూస్తే అన్నీ వేలెత్తి చూపే పనులే. మేనత్త మొగుడ్ని వదిలేసి పుట్టింటికి చేరింది. ఆ పిల్లాడి అమ్మంటే ఆ వూరంతా హడల్, ఒఠి గయ్యాళిది. నానోటితో నేను చెప్పలేను. కావాలంటే ఒకసారి పాలెం వెళ్ళిరా!"

"మామయ్యా నువ్వు చెప్పేది..."

"నిజంరా! ఊళ్ళో అందరూ వేలేసినట్లు చూస్తారు. శుభలేఖలు పంపలేదుగా ఇంకా– ఈ సంబంధం మానుకో! ఛీ... ఛీ... వాళ్ళ గురించి తలిస్తేనే కంపర మెత్తుతోంది. పరువంటే ప్రాణం పట్టే నువ్వు చూస్తూ... చూస్తూ ఎలా చేస్తావురా ఈ సంబంధం?"

"సమయానికి నేను రాబట్టిగానీ లేకపోతే నీ కూతురిని చేతులారా అన్యాయం చేసేవాడివి."

"బాబాయి గారు... ఇప్పుడెలాగండి... అందరితో చెప్పాడు. పెళ్ళి సామానులు కొనేశాము.'

ఆదుర్దాగా అంది రాధ.

"అమ్మాయ్... ఈ రోజుల్లో పీటల మీద పెళ్ళిళ్ళే ఆగిపోతున్నాయ్. ఇదెంత? పెళ్ళి పనుకులంటూ దీనికంటే వెయ్యిరెట్లు మంచి సంబంధం నెల తిరక్కుండానే చూడొచ్చు– ఆ విషయం నాకొదిలేయండి."

ఆయన మాటల మీద మంచి గురి రావ్‌గార్కి.

తాతయ్య వచ్చాడని విని సంతోషంగా క్రిందకు రాబోయి మెట్లమీదే ఆగిన రమ్యకు అంతా అర్థం అయింది. గిరుక్కున వెనుదిరిగి తన గదిలోకెళ్ళింది.

ఆ రోజు ఆ యింట్లో వచ్చిన బంధువు తప్ప ఎవరూ భోజనం చేయలేదు.

• • •

"బేబీ ఈ రోజు యూనివర్సిటీకి వెళ్ళకు"

"ఏం... మమ్మీ...?"

"తెలిసినవాళ్ళను లంచ్‌కు పిలిచాను."

"అయితే... నేనెందుకు మమ్మీ?

"బేబీ... అనవసరంగా తర్కించకు చెప్పినట్టు చేయి"

రోషంగా వెనక్కి తిరిగింది రమ్య.

"తెలిసిన వారంటే... ఎవరైనా పెళ్ళి చూపులకొస్తున్నారా?

"అవును" ఈసారి రావ్‌గారు చెప్పారు.

"డాడీ... ఇక నుంచి మీకా శ్రమ ఇవ్వ కూడదనుకొంటున్నాను".

"వాడ్డూ యూ మీన్?"

"యస్... నా పెళ్ళి ప్రయత్నాలు చేయవద్దు." ఖచ్చితంగా చెప్పింది.

"నీ కేమన్నా పిచ్చెక్కిందా? వళ్ళు తెలిసే మాట్లాడుతున్నావా?

రాధ ఉరిమి చూసింది కూతురి వైపు.




## హడల్

"అయ్‌గారు ఈ రోజు అసెంబ్లీలో అందర్నీ హడల్ గొట్టేశారను కొందమ్మా" గొప్పగా చెప్తున్నాడు బంట్రోతు బాలయ్య.

"ఆ ఆ అంత పని చేసారా ఆయన నాకు తెలుసు ఆయన వాగ్దాటి" అంటూ మురిసిపోసాగింది ఆండాళమ్మ.

"అదికాదండమ్మా! అయ్‌గారు మాట్లాడుతూ మాట్లాడుతూ మూర్ఛవచ్చి పడిపోయారు. అంతే! అందరూ హడలిపోయారు." అసలు విషయం చెప్పాడు బాలయ్య.

భాస్కర్
(కర్నూలు)



"మమ్మీ... ఏనాడైనా మీరు నా గురించి ఆలోచించారా?"

"ప్రతి సంబంధం చూడడం... వచ్చాడా అని అడగటం వరకే మీ బాధ్యతనుకొన్నారు కానీ కాన్సిల్ చేసే విషయంలో నాతో ఒక్క మాట— ఒక్క చిన్న మాట అడిగారా?"

"బేబీ——"

"అవును డాడీ... మొదటిసారి రాహుల్‌ను చూపించి ఇతనే నీక్కాబోయే భర్త అని మీరు చెప్పలేదూ?"

"చదువు మీదే దృష్టంతా వున్నా నాకు లేనిపోని ఆలోచనలు కల్పించి రాహుల్‌తో కలల్లో విహరించేలా మీరు చేయలేదూ? రాహుల్ సర్వస్వం అనుకొని అతనితో— అతని ఇల్లాలిగా ప్రతిక్షణం మధురంగా..."

"నా ఊహాలలో బ్రతికాను. పది రోజుల తర్వాత సంబంధం మానుకొంటున్నామని చెప్పారు. నా అభిప్రాయం అడగలేదు. పైగా ఇలాగే ఎన్నో పెళ్ళి సంబంధాలు తప్పితేనే ఈ రోజుల్లో ఆడపిల్ల పెళ్ళి అయ్యేది అని సమర్థించుకొన్నారు. నాలోని సంఘర్షణను బాధను అర్థం చేసుకొనే ప్రయత్నం చేయనేలేదు చదువుకొన్నవారై వుండి కూడా." శివమెత్తిన దాన్లా మాట్లాడుతోంది రమ్య.

"కాస్త కుదుట పడ్డ మనస్సుతో తిరుగుతున్న నన్ను మళ్ళీ నిద్రలేపారు. రాజేష్ గురించి తెలుసుకోకుండానే పెళ్ళి కొడుకుల డిమాండ్ బాగావున్న ఈ రోజుల్లో ఎవరైనా అతన్ని ఎగరేసుకుపోతారేమోనవే స్వార్థంతో త్వరపడి పెళ్ళి చూపులన్నారు. అతని చిలిపిమాటలతో, సంస్కారమయిన ప్రవర్తనతో రాహుల్‌కే పరిమితం అనుకొన్న నా మనస్సును తన వైపు తిప్పుకున్నాడు. కోతి లాంటి మనస్సు రాజేష్ సమక్షంలో అతని పైకి ఎగిరింది. ఇక్కడా నేను మోసపోయాను. కాదు నా మనస్సును మళ్ళీ చంపారు."

"ఆ తర్వాత రాజేంద్ర— అప్పుడు మాత్రం మీ తృప్తి కోసమే వేలకొద్దీ యువతీ యువకులు పడే సంఘర్షణే ఇది అని సమాధానపరుచుకొని ఒప్పుకొన్నానమ్మా కానీ... ఇక్కడా...

నేను దగాపడ్డాను... మీరే మీ కూతుర్ని దగాచేశారు." రమ్య వెక్కి వెక్కి ఏడుస్తోంది. అంతలోనే మళ్ళీ "మమ్మీ నువ్వొకసారి రాగిణీ వాళ్ళమ్మ మంచిది కాదు అన్నావు గుర్తుందా? ఆమె శారీరకంగా చెడిపోయి ఆధారం దొరకగానే పవిత్రంగా బ్రతుకుతోంది."

"నేను మానసికంగా రాహుల్ భార్యగా ఎన్నో మధుర స్మృతులు పంచుకొన్నాను. అది మరచి మీరు చూపించిన రాజేష్‌తో మరి కొన్ని రోజుల్లో కలల్లో విహరించాను. ఆ తర్వాత రాజేంద్ర... ఇలా మానసికంగా మరొకరితో మనసా వాచా గడిపాను. శరీరక వ్యభిచారంకంటే మానసిక వ్యభిచారం ఎంతటి ఘోరమైన పనో మీకు తెలుసనుకుంటాను. ఒకేమాట. ఒకే బాణం, ఒకే సీత రాముని ఆదర్శ ం అనే పురాణ గాథలు చెప్పుకొనే మన సంఘంలో నేను పరాయి యువకులతో ఊహల్లో మానసికంగా జీవించి పతితను కాలేదా? నేను అలా అవటానికి కారణం ఎవరు?"

"నా కన్న తల్లి తండ్రులే! కనీసం ఇప్పటికయినా కళ్ళు తెరవండి. ఇంక నన్ను నా నిర్ణయానికి ఒదిలేయండి. నా ఇష్టం వచ్చినప్పుడు, నాకు వచ్చిన వరుడు దొరికినప్పుడు నేనే చేసుకొంటాను. తల్లి దండ్రులుగా నా పెళ్ళి చేసే అర్హతను మీరు కోల్పోయారు."

రమ్య విసురుతున్న మాటలు ఈటెల్లా ఆ తల్లి తండ్రి గుండెను చీల్చి చెండాడుతున్నాయి.

*



"వన్ కప్"

ఓ దిన పత్రికలో 'టీపొడి'ని తయారుచేసే ఓ సంస్థ ఇలా వ్యాపార ప్రకటనను ఇచ్చింది—

"మేం తయారుచేసే "వన్‌కప్" టీపొడి... మీచేత రోజుకు అయిదుకప్పులు టీను ఎట్టి పరిస్థితుల్లోనూ తాగేలా చేయదు! రోజుకు ఒక్కే కప్పును తాగేలా చేస్తూ... మీ ఖర్చును తగ్గిస్తూ... మీ ఆరోగ్యాన్ని పెంచుతుంది! మరి ఒక్కసారి వాడి చూడండి... మా వన్‌కప్ టీపొడిని!"

—గురు

# ముఖాముఖి



పత్కాలం విజయలక్ష్మి,
4/524-1 అప్‌స్టెయిర్స్,
అశోక్‌నగర్,
నల్గొండ 508 001.

**వై. శివశంకర్ (పాట్నా—బీహార్)**
మీ నవల్లోని సస్పెన్స్ మా ఆవిడ ఎప్పుడో చెప్పింది
**మీ ఆవిడ, ఆమె మాటనమ్మి మీరూ మోసపోయారు కదూ?**

**కడియాల సుధీర్ (మహబూబాబాద్)**
బోయ్ నీడ్స్ ఏ గర్ల్. కామెంట్ ప్లీజ్
**గర్ల్ లీడ్స్ ద బోయ్**

**బి. లక్ష్మణసింగ్ (వనపర్తి)**
పిల్లలు రాక్షసులుగా మారేందుకు కారణం!
**ప్రేమ రాహిత్యం**

**మహేశ్వరం కృష్ణమోహన్ (నందిగామ)**
మీ సమాధానాల్లో ఆ 'స్పార్క్' ఎక్కడిది?
**నాకు వచ్చే ప్రశ్నల్లోది**

**ఆర్. సిద్ధేశ్వర్ (పటమట)**
మీ రచన వెనుక మనసు వుందా! మేధ వుందా
**రెంటిని సమన్వయ పరచే 'మధన' వుంది**

**వై. ఉషారాణి (కాళహస్తి)**
మీరు భూమికే అంకితమా?
**మీరు భూమి మాత్రమే చదివితే అలాగే అనిపిస్తుంది**

**కె. అమర్‌సింగ్ (వరంగల్)**
మీకు పెద్దలు నిశ్చయించిన వివాహం అంటే ఇష్టమా? లేక ప్రేమ వివాహమంటే ఇష్టమా?
**ఏ వివాహమైనా దంపతుల మధ్య పరస్పర అవగాహన, అనురాగం అవసరం. వైవాహిక జీవిత విజయానికి అవే ఆలంబన. అవి లోపిస్తే ఏ రకం వివాహమైనా వైఫల్యాన్నెదుర్కోక తప్పదు**

**శకాల పరమేశ్వరరావు (బళ్ళారి)**
ఆకాశం మీ ఇంటిముందు వంగి వుందా (మిమ్మల్ని పలకరించేందుకు)
**మా రాకపోకలకు ఇబ్బంది అని కాబోలు... కాస్త దూరం వెళ్ళి అక్కడ వంగింది.**

**బి. కుమార్ (కొత్తపేట)**
సృష్టిలో పురుషుణ్ణి అధికంగా ఆకర్షించేది ఏది?
**స్త్రీత్వంలోని సౌకుమార్యం**

**యస్. హరూన్‌రషీద్ (నంద్యాల)**
ఒకమ్మాయి ప్రేమిస్తున్నానంటూ నా వెంట పడ్తోంది. నేను మాత్రం వేరొక అమ్మాయిని ప్రేమించాను. ఈ అమ్మాయిని వదిలించుకొని ఆ అమ్మాయి ప్రేమ పొందాలంటే ఏం చేయాలి?
**ఆ అమ్మాయి మరో అబ్బాయి వెంటపడి మిమ్మల్ని వదిలించుకోవాలనుకుంటోందేమో ముందు చూసుకోవాలి.**

**బి. మంజుల (వేటపాలెం)**
కాలమిలా ఆగిపోతే!
**'రేపు' అనే ఆశలేక నిస్పృహతో జీవితం మోయలేని బరువవుతుంది.**

**ఉమ్మడి రామశేషు (మహబూబ్‌నగర్)**
రచయిత (త్రు)లు మొదలైన కళాకారులు సౌందర్యానికి బానిసలా!
**కాదు. సౌందర్యారాధకులు. ముళ్ళలో కూడా సౌందర్యాన్ని వీక్షించగల దార్శనికులు.**

**రాగుల సుజాత (కోవెలకుంట్ల)**
పైకి పోతున్న వాడికి ఏది అవసరం
**వినయం, సంయమనం**

**పి. సూర్యం (భువనగిరి)**
మీకు చేతులెత్తి దండం పెడతాను. నా చెల్లాయికి అన్యాయం చేయకండి
**క్షమించండి**

**జి. గోపీనాథ్ (హన్మకొండ)**
మేధ—మనసు కామెంట్ ప్లీజ్.
**మేధ అంతరిక్షానికి మనసు అధఃపాతాళానికి**

**జె.నారాయణరావు(కడప)**
ఆడది లేకపోతేనేం?
**ఏమీ కాదు. జస్ట్.. మగవాడు అనే శరీరానికి ఊపిరి ఆగిపోతుంది అంతే**

*